క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భువనగిరిటౌన్ : పట్టణంలోని మెయిన్‌రోడ్డు, మటన్ మార్కెట్ నుంచి బస్వాపురం రోడ్డు వరకు మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ హరినాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

భువనగిరి వాసికి జాతీయ స్థాయి అవార్డు

భువనగిరి : హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో కేంద్ర ప్రభుత్వ ఆయుష్ శాఖ సహకారంతో స్వస్థ్య ఆయుష్ వెల్‌నెస్ ఎక్స్‌పో సంస్థ ఆధ్వర్యంలో నడుము నొప్పి ఆరోగ్య సమస్యపై నిర్వహించిన జాతీయ స్థాయి సెమినార్ కార్యక్రమంలో భువనగిరి పట్టణానికి చెందిన పోలా శ్రీనివాస్ కుమారుడు డాక్టర్ పోలా కార్తీకేయ పాల్గొని తన ప్రెజేంటేషన్ ఇచ్చారు. సుమారు 300 పాల్గొన్న ఈ కార్యక్రమంలో కార్తీకేయకు జాతీయ స్థాయి అవార్డు లభించింది. అవార్డును ఎక్స్‌పో డైరెక్టర్ సత్య అందజేశారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

చౌటుప్పల్ : ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీడీఓ సందీప్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఎండీ.ఇబ్రహీం, వైద్యాధికారి చింతకింది కాటంరాజు, సీడీపీఓ శైలజ, ఎంపీటీసీ లు శ్రీనివాస్‌రావు, ఇందిర, సర్పంచ్‌లు చిన్నం లావణ్య, స్వప్న, యాదయ్య పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మల్లాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్నేహ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సమన్వయకర్త కమలాకర్, పవన్ కుమార్, శ్రీగిరి శ్రీనివాస్, చంద్రగుప్తా, ప్రధానోపాధ్యాయులు రమాదేవి, రామక్రిష్ణ, గోవిందరావు, వెంకట్‌రెడ్డి, భరత్‌కుమార్, క్రిష్ణవేణి పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం సిద్దార్థ్ ఫౌండేషన్ చైర్మన్ నర్సింహ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రవీందర్, చిర్ర రవీందర్, నాగరాజు, వినోద్‌కుమార్‌గౌడ్, భూమండ్ల సత్యనారాయణ, రమాదేవి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని లయన్స్‌క్లబ్ కార్యాలయంలో సోమవారం ఆ క్లబ్ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కటకం ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా కొసునం రాంరెడ్డి, కోశాధికారిగా తిరందాసు జగన్నాథం ఎన్నికయ్యారు. నూతన కమిటీని సన్మానించారు. లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు కాసుల వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ గవర్నర్ తీగల మోహన్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, ప్రకాష్, రమేష్, కరుణాకర్, రమేష్, శ్రీనివాస్‌చారి, ఆంజనేయులు, రాజుచారి పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి ఓ రియల్ ఎస్టేట్ సంస్థ డైరెక్టర్ రామచంద్రం రూ. లక్ష విరాళాన్ని సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ సుర్వి నర్సింహ, బాద్‌షా, జంపాల కృష్ణ, యాదయ్య, అంజయ్య పాల్గొన్నారు.

ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి

భువనగిరి టౌన్ : పట్టణంలోని వినాయ చౌరస్తా వద్ద బీఎస్పీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఛత్రపతి సాహు మహారాజ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాకి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు కొండమడుగు రాజు, బండారి రఘువర్ధన్, వడ్డేపల్లి దాసు, రామచంద్రయ్య, శిల్వేరి నర్సింగరావు, ఎల్లయ్య, సోమారపు రవి, బర్రె నగేష్, పులి సంపత్ గౌడ్ పాల్గొన్నారు.

బస్సులు ఆపాలని వినతి

భువనగిరిటౌన్ : భువనగిరి బస్టాండ్‌లో రాత్రి 8 గంటల తరువాత బస్సులు ఆపేందుకు చర్య తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు సోమవారం ఆర్టీసీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ విశ్వనాథ్ రవీందర్‌ను హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. జనగాం, వరంగల్ వెళ్లే బస్సులు రాత్రి 8 దాటితే భువనగిరి బస్టాండ్‌కు రావడంలేదన్నారు. ఆయన వెంట ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాకోటి సంతోష్ పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు..

భువనగిరిటౌన్ : అత్యంత వెనుకబడిన ఎస్సీ ఉపకులాలకు రెండవ విడత దళితబంధు పథకంలో 40శాతం కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ ఉపకులాల ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు బందెల విష్ణు, మదాసి కురువ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం లో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ బ్యాగరి, బేధార కోట దుర్గేష్ మోచి, సంజీవ్ చిందు, పిల్లిట్ల పశుపతి, మహంకాళి, సురేష్ దక్కలి, గడ్డం రాజలింగం చిందు, ప్రమీల పాల్గొన్నారు.

టమాట రూ.80.. మిర్చి రూ.86!

భగ్గుమంటున్న ధరలు

- ఏ కూరగాయను ముట్టుకున్నా కిలో రూ.70కి పైనే
- పక్షం రోజులుగా పెరుగుతూ వస్తున్న రేట్లు
- విలవిల్లాడుతున్న వినియోగదారులు



కూరగాయల ధరలు ఇలా(రూ.ల్లో)

రకం	వారం క్రితం ధర రూ.	ప్రస్తుతం ధర రూ.
టమాట	40	80
కాకరకాయ	40	44
పచ్చిమిర్చి	90	86
బీన్స్	74	94
చిక్కుడు కాయ	46	84
క్యాప్సికం	56	60
క్యారెట్	46	48

భువనగిరి : పచ్చి మిర్చి ముట్టుకోకముందే ఘాటెక్కుతోంది.. టమాట కొండెక్కి కూర్చుంది.. మిగతా కూరగాయలదీ అదే తీరు. పేద, మధ్య తరగతికి కూరగాయల ధరలు అందుబాటులో లేనంతగా పెరిగాయి. భగ్గుమంటున్న రేట్లతో సామాన్యుడు కుదేలవుతున్నాడు. పక్షం రోజుల క్రితం భువనగిరిలోని రైతుబజారులో కిలో మిర్చి రూ. 86 ఉండగా బహిరంగ మార్కెట్‌లో రూ.110 వరకు విక్రయిస్తున్నారు. కాకర, క్యారెట్, చిక్కుడు, బీర, బెండ, గోకర, ఆలు.. ఇలా ఏది ముట్టుకున్నా కిలో రూ.70కి పైనే పలుకుతున్నాయి. ఇక నెల రోజుల క్రితం రూ.15కు రెండు కిలోలు అమ్మిన టమాట ప్రస్తుతం రైతుబజారులో రూ.80, ఇతర మార్కెట్‌లో రూ.85కు విక్రయిస్తున్నారు. కొద్ది రోజుల్లో సెంచరీకి చేరే అవకాశం లేకపోలేదు.

కారణాలు ఇవీ..

మార్చి, ఏప్రిల్ మాసాల్లో కురిసిన అకాల వర్షాలు, వడగండ్లు, ఈదురు గాలులకు తొలి దశలోనే కూరగాయ తోటలు దెబ్బతిన్నాయి. ఆ తర్వాత తీవ్రమైన ఎండలు, గాలిలో తేమశాతం తగ్గడంతో మొక్కలు ఎదగలేదు. వీటికి తోడు చీడ, పీడల బెడద అధికమవడం దిగుబడిపై ప్రభావం చూపాయి. అసలే కూరగాయ తోటలు తక్కువగా వేయడం, సాగు చేసిన తోటలు కూడా దెబ్బతినడంతో దిగుబడి తగ్గిపోయింది. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా దిగుమతి పడిపోవడంతో ధరలు పెరుగుతున్నాయి.

దిగుమతి అవుతున్నవి ఇవే..

బొమ్మలరామారం, తుర్కపల్లి, బీబీనగర్, రాజాపేట తదితర ప్రాంతాల నుంచి భువనగిరిలోని రైతుబజార్‌కు కూరగాయలు సరఫరా అవుతుంటాయి. వీటితో పాటు హైదరాబాద్‌లోని బోయినపల్లి మార్కెట్ నుంచి దిగుమతి చేసుకుంటారు. ప్రస్తుతం స్థానికంగా బెండ, బీర, సోరకాయ మాత్రమే వస్తున్నాయి. మిగిలిన కూరగాయలను వ్యాపారులు బోయినపల్లి మార్కెట్ నుంచి దిగుమతి చేసుకుంటారు. ఇందులో టమాట, క్యారెట్, చిక్కుడు, మిర్చి, అలుగడ్డ, క్యాప్సికం, బీన్స్ వంటివి ఉన్నాయి.

రేట్లు రెండింతలయ్యాయి

కూరగాయల రేట్లు వింటనే భయంగా ఉంది. ఏది కొందామన్నా కిలో రూ.70కి పైనే ధర ఉంది. ప్రస్తుతం అన్ని రకాల కూరగాయల రేట్లు రెండింతలయ్యాయి. పేద, మధ్య తరగతి ప్రజలు కొనలేని పరిస్థితి ఉంది. ధరల్లో స్థిరత్వం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

–భవానీ, బొల్లేపల్లి

కార్మికులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను మోసం చేస్తున్నాయని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని జై భీం ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు చట్టాలను సవరణ చేసి కార్మికుల హక్కులను నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు గాయపాక పరమేశ్వర్, సంస్థ ఉపాధ్యక్షుడు గూడ నర్సింగరావు, జగదీష్ బాబు, పాదం రమేష్, కోశాధికారి ఎలవర్తి శ్రీనివాస్, శ్రీనివాస్, సూరారం రాజేష్, ఎండీ. మాజిద్, రవి, నర్సింహ, మధు, బాలక్రిష్ణ, సంతరాష్ వెంకటేష్, జగదీష్ బాబు, శ్రీనివాసు, బాలస్వామి, మజీద్, ఉప్పలయ్య, నవీన్, రాజేష్, కిరణ్, పాషా, నరేష్, స్వామినాథ్, వంశీ, సాదిక్, మధు, రవి, శంకర్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి



మాట్లాడుతున్న ఎంపీపీ నూతి రమేశ్ రాజు

వలిగొండ : మండలంలోని గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా పంచాయతీ అధికారి సునంద అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఏదుల్లాగూడెం గ్రామ పంచాయతీని ప్లాస్టిక్ రహిత గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలని సర్పంచ్ బోడ పట్ల భారతమ్మకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, ఎంపీడీఓ గీతారెడ్డి, మండల ప్రత్యేక అధికారి నారాయణ రెడ్డి, బాలశంకర్, ఏఓ అంజనీదేవి, ఎంఈఓ శ్రీధర్, ఎంపీఓలు అంజిరెడ్డి, మజీద్, ఏఈ సుగుణాకర్రావు, ఏపీఓ పరుశురాములు, జానీ పాల్గొన్నారు.

పంచాయతీ భవనం పరిశీలన

వలిగొండ : మండలంలోని దాసిరెడ్డిగూడెంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని డీపీఓ సునంద సోమవారం పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీఓ గీతారెడ్డి, సర్పంచ్ కొమురెల్లి సరిత సంజీవరెడ్డి, ఎంపీఓ మజీద్ ఉన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



మోత్కూరు : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

వలిగొండ : రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ గణేష్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లెం లక్ష్మారెడ్డి, విష్ణు మూర్తి, మల్లా రెడ్డి, మోహన్ రెడ్డి, రాములు, లింగస్వామి, పోషణచారి, లక్ష్మీనరసింహ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పలువురు రిటైర్డ్ ఉద్యోగులు సోమవారం తహసీల్దార్ జి.జ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడిశెట్టి ప్రభాకర్, నాంద్ర సిద్దారెడ్డి, భువనగిరి మల్లేష్, పంగ సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ షేక్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం యూనిట్ అధ్యక్షుడు బి.యాదిరెడ్డి, కార్యదర్శి వల్లభాయ్, కోశాధికారి యాదగిరి, నాయకులు ఆనందం, చందర్‌రావు, మనోహరాచారి, అంజయ్య, భిక్షం, బ్రహ్మచారి, అవిలు మల్లు, రవీందర్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, వీరయ్య, భాస్కరాచారి, గుంషావళి, సత్తయ్య, రామయ్య పాల్గొన్నారు.

అడ్డగూడూరు : రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ దశరథనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి రాంరెడ్డి, యాదగిరి, దయాకర్, వెంకటాచారి, లక్షమ్మ, వీరస్వామి, సోమిరెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తహసీల్దార్ ఎండీ.ఇబ్రహీంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు కర్నాటి శంకరయ్య, ప్రతినిధులు కానుగుల వెంకటయ్య, భీమిడి మోహన్‌రెడ్డి, పాంగురంగాచారి, రాజయ్య, రజాక్, ఆగయ్య, నర్సింహ చారి, బుచ్చయ్య పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం



రాజాపేట : ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ మహిళా నాయకురాళ్లు

మోటకొండూర్: వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లేష్, పైళ్ల వెంకట్‌రెడ్డి, ఆడెపు వెంకన్న, సుల్తాన్ మహేందర్, నరేందర్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో గుండె మల్లేష్, భాస్కర్ నర్సింహ, బూస శ్రీనివాస్, ఎల్లంకి చంద్రయ్య, కట్కూరి వెంకటేష్, జగత్‌కుమార్, యాదయ్య, స్వామి, శ్రీకాంత్, శంకర్, రవీందర్ పాల్గొన్నారు.

రాజాపేట : డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి బుల్లెట్ మాధురి చంద్ర అన్నారు. సోమవారం మండలంలోని చల్లూరు గ్రామంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాధవి, లక్ష్మి, స్వాతి, నాగలక్ష్మి, ప్రవళిక పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పాల సంఘం చైర్మన్, డైరెక్టర్ల ఎన్నిక

తుర్కపల్లి: తుర్కపల్లి పాల సంఘం ఎన్నికలు సోమవారం జరిగాయి. పాల సంఘం చైర్మన్‌గా జివిలికపల్లి శ్రీనివాస్, డైరెక్టర్లుగా బోయిని పుష్పలత, బోయిని కుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రైతులు నర్సింహులు, నితిష్, కొమురయ్య, బోయిని చంద్రయ్య, నర్సింహులు, ముత్రాజ్‌పల్లి చంద్రం,మహిపాల్‌రెడ్డి, శ్రీహరి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని టంగుటూరు, మందనపల్లి, గుండ్లగుడె గ్రామాల పాల సంఘం ఎన్నికలను సోమవారం నిర్వహించారు. టంగుటూరు పాల సంఘం చైర్మన్‌గా మారుజోడు కుమార్, మందనపల్లి పాల సంఘం చైర్మన్‌గా కడకంచి కృష్ణ, గుండ్లెగుడెం చైర్మన్‌గా రంగయ్య ఎన్నికయ్యారు.

మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి స్థాయిని 300 పడకలకు పెంచి మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని పలువురు యువకులు సోమవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గోలి హరిక్రిష్ణ, నారపాక నాగరాజు, బాషమల్ల అనిల్, ఏబూషి శ్రీకాంత్, కిరణ్ పాల్గొన్నారు.

మీ సేవ కేంద్రాలను పునరుద్ధరించాలని..

యాదగిరిగుట్ట: మండల కేంద్రానికి మంజూరైన నాలుగు మీసేవ కేంద్రాలను, తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని పునరుద్ధరించాలని కోరుతూ సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు, సీపీఎం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 30న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నా కు సంబంధించిన కరపత్రాన్ని సోమవారం స్థానిక రహదారి బంగ్లాలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో చింతలశంకర్, సురుపంగ సుగుణ, గణేష్, స్వామి, రామచంద్ర, అశోక్, లక్ష్మయ్య, నర్సింహ పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

చౌటుప్పల్ : అనుమతులు లేకుండా ఇసు క తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నామని సీఐ దేవేందర్ తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ వలిగొండ మండలం గోకారం నుంచి ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మండల పరిధిలోని ఎస్.లింగోటం వద్ద పట్టుకుని తహసీల్దార్‌కు అప్పగించామని తెలిపారు.

ఉచిత దంత వైద్యశిబిరం

వలిగొండ : మండలంలోని నాతాళ్లగూడెంలో నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉలిపె మల్లేశం , పొట్టోళ్ల పార్వతమ్మ, గణేష్, నర్సింగ రావు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్ మార్పుపై సమావేశం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దేశ్‌ముఖిలోని మండల పరిషత్ పాఠశాలలోని 157 పోలింగ్ బూత్ మార్పుపై తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వీరాభాయి ఆధ్వర్యంలో సోమవారం అఖిలపక్ష నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. పోలింగ్ బూత్‌ను గ్రామపంచాయతీ కార్యాలయానికి మార్చాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మమత, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, పాక మల్లేశ్, మేకల చొక్కారెడ్డి, చిల్వేరు బాలనర్సింహ, మంచాల మధు పలువురు నాయకులు పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్‌ను కలిసిన నాయకులు

యాదగిరిగుట్ట: ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్‌కుమార్, వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ డైరెక్టర్లు సోమవారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తమ ఎన్నికకు సహరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కుండే సంపత్, పాశికంటి శ్రీనివాస్, పత్తి వెంకటేష్, గుంటి శ్రీశైలం, బూసాని వెంకటేష్, గొట్టిపర్తి బాలరాజుగౌడ్, నాగరాజు, అశోక్, మోతిరామ్, ఉప్పలంచి సత్యనారాయణ, రాంరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా సృజన

వలిగొండ : కాంగ్రెస్ కాంగ్రెస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా మండలంలోని ఆరూర్ కు చెందిన తుమ్మల సృజనను నియమిస్తూ సోమవారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మున్సిపల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా హనీఫ్

మోత్కూరు : బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మున్సిపల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ హనీఫ్‌ను నియమిస్తూ ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బి.కళ్యాణ్‌చక్రవర్తి సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరెళ్ల రమేష్, బందెల శ్రీను, సైదులు, బాలెంల మధు, కూరెళ్ల వెంకన్న, సూరారం నర్సింహ, గణేష్ పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



భూదాన్‌పోచంపల్లి : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రజా సంఘాల నాయకులు



యాదగిరిగుట్ట: డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆలేరురూరల్ : అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ మొరిగాడి రమేష్, రైతుకూలీ సంఘం నాయకులు మల్లేషం, సీపీఎం పట్టణ అధ్యక్షుడు ఇక్బాల్, చెన్న రాజేష్, నరేష్, విప్లవ్, గణేష్, నరేష్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చు ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బబ్బూరి పోశెట్టి, నూకల భాస్కర్ రెడ్డి, చుక్కల వెంకటేశం, సంగీత, వెంకటేష్, ముత్యాలు, రవి, శేఖర్ పాల్గొన్నారు.

వలిగొండ. : అర్హులైన పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ గణేష్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వామి, సురేందర్ , సత్తిరెడ్డి, రామచందర్, శ్రీశైలం రెడ్డి, మల్లేశం, ఆంజనేయులు, నరసింహ, యాదగిరి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ జయమ్మకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు వంటిపెంటి గో పాల్‌రెడ్డి, చేతి వృత్తుల మండల కమిటీ కన్వీనర్ వేముల భిక్షం, సీఐటీయూ మండల అధ్యక్షుడు రచ్చ గోవర్ధన్, నాయకులు మల్లెల శ్రీశైలం, తుమ్మల సత్యనారాయణరెడ్డి, ఏపూరి బుగ్గ రాములు, ఐనగాని మల్లయ్య, జింకల శ్రీను, రాములు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ వీరాబాయికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, బుగ్గ లక్ష్మయ్య, షాహీద్‌అలీ, ప్రకాశ్, సిద్దులు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : గుండాల రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 168లో ఉన్న 28 ఎకరాల ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రాజు, ఎల్లయ్య, సత్తయ్య, యాదగిరి, రాంరెడ్డి, భీష్మాచారి, రాజు, శోభ, సైదమ్మ, సుగుణ, శంకరమ్మ పాల్గొన్నారు.

తుర్కపల్లి: అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బోడ భాగ్య, జహంగీర్, లింగయ్య, మాతయ్య, వెంకటేశం, వెంకటేశం, గోపాల్, యాదమ్మ, పద్మ, మంజుల, లక్ష్మి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : అర్హులైన పేదలకు ఇళ్లు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ పద్మసుందరికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ర్యాకల శ్రీశైలం, యాదగిరి, నాగరాజు, మల్లయ్య, మల్లేష్, భిక్షపతి, స్వామి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : గృహలక్ష్మి పథకం కింద రూ. 5 లక్షలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జెల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. సోమవారం ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటేశం, ఉపేందర్, నాగటి ఉపేందర్, మీర్‌ఖాజా, సోములు, ఆనంద్, శ్రీనివాస్, బాలరాజు, హన్మంత్, అంజయ్య, శ్రీనివాస్, రశీద్, మారయ్య, మహేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ షేక్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బొల్లు యాదగిరి, రాచకొండ రాములమ్మ, గుండు వెంకటనర్సు, ప్రభాకర్, మెతుకు అంజయ్య, చంద్రయ్య, గంగయ్య, లక్ష్మి, కందుకూరి అంజమ్మ, చంద్రయ్య, ఖలీల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత



ఆత్మకూరు(ఎం) : ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రబృందం

భువనగిరి : మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన భువనగిరి అబ్బయ్య అనా రోగ్యంతో మృతి చెందాడు. చందుపట్ల పీఏ సీఎస్ డివిడెండ్ నిధి నుంచి మృతుడి కు టుంబానికి రూ. 30వేల ఆర్థికసాయాన్ని సో మవారం ఆ సంఘం అధ్యక్షుడు ఎలిమినేటి మల్లారెడ్డి అందజేశారు. కా ర్యక్రమంలో డైరెక్టర్లు మధుసూదన్‌రెడ్డి, మహేందర్, స్వామి, బాలమ్మ, వెంకటేశ్వర్లు, శంకరయ్య, లక్ష్మి, సౌజన్య, మల్లారెడ్డి, సీఈఓ నర్సింహ ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని మర్రిగూడ గ్రామానికి చెందిన ఎల్లంకి శేఖర్ ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబా నికి ఆటోనగర్ ఇసుక లారీల యాజమానుల సంఘం అధ్యక్షుడు సుర్వి రాజు సోమవారం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట నరేష్, లింగస్వామి, వెంకటేష్, రాజేందర్‌రెడ్డి, లింగమయ్య ఉన్నారు.

రాజాపేట : మండలంలోని నెమిల గ్రామానికి చెందిన భువనగిరి సాయిబాబా తండ్రి మైసయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సాయిబాబా బాల్య మిత్రులు సోమవారం రూ. 10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో చామకూర శేఖర్‌రెడ్డి, పులి రాజు, కొత్త రాంరెడ్డి, డొంకెన స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002–03 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న బత్తిని మల్లేష్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతడి బాల్య మిత్రులు రూ. 50వేలు సమకూర్చి సోమవారం అందజేశారు. కార్యక్రమంలో తవిటి హరిబాబు, గట్టు శేఖర్, శ్రీను, శ్యామల మల్లేశం, పరుశరాములు, మహేష్, నరేష్, సతీష్, పరకాల సతీష్, షానూర్, మల్లేష్, రవికుమార్ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



యాదగిరిగుట్ట : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003–2004 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1992–93బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.



మోత్కూరు : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

ఆలేరురూరల్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని న్యూ డెమోక్రసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, గడ్డం నాగరాజు, భాస్కర్, పంజాల మురళి, శ్రీశైలం, లక్ష్మణ్, సిద్దులు తదితురులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రధాన కార్యదర్శిగా సూదగాని పాండు

మోత్కూరు : టీడీపీ భువనగిరి నియోజకవర్గ పార్లమెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా మోత్కూరు మండలం పనకబండ గ్రామ మాజీ సర్పంచ్ సూదగాని పాండును నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

కట్టా కృష్ణాగౌడ్‌కు నివాళి

బొమ్మలరామారం : బొమ్మలరామారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కట్టా కృష్ణా గౌడ్ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారాయణ, సర్పంచ్ మహేష్ గౌడ్, గూదే బాల్ నర్సింహ, వెంకటేష్ గౌడ్, సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్,కట్టా శ్రీకాంత్ గౌడ్, రామకృష్ణ, కొండోజు అంజనేయులు, మల్లేష్, జూపల్లి భరత్, షాదం భాస్కర్ పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్లు కల్పించాలి

రామన్నపేట : దివ్యాంగులకు నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్లు కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్ల సాధన కోసం ఎన్‌పీఆర్డీ ఆధ్వర్యంలో వచ్చే నెల 10న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటేశం, గిరిక లింగస్వామి, పిట్ట శ్రీనివాస్‌రెడ్డి, నోముల నర్సింహ, ఎండీ రశీద్, ప్రసాద్, జుంపాల మల్లేశం పాల్గొన్నారు.